KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ |
| గుంటూరు | బాపట్ల | ప్రకాశం |

శనివారం 17 అక్టోబర్ 2026 పేజీలు 16

గుంటూరులో తొలి రోజు

# 8 నామినేషన్లు

- టీడీపీ నుంచి ఆరు.. స్వతంత్ర అభ్యర్థులుగా రెండు దాఖలు
- 19న నామినేషన్ల పరిశీలన.. అనంతరం తుది అభ్యర్థుల జాబితా ప్రకటన

7



'రాష్ట్రాన్ని కురుక్షేత్రంగా మార్చాలన్నదే

# జగన్ దురాలోచన

- దేవతల యజ్ఞాల్ని రాక్షసులు భగ్నం చేసినట్టు.. రాష్ట్రాభివృద్ధిని, ప్రజాసంక్షేమాన్ని జగన్ అడ్డుకుంటున్నాడు. : ప్రత్తిపాటి
- ప్రజాస్వామ్యంలో అంతిమ అధికారం ప్రజలదేననే సత్యం గ్రహించనంతకాలం జగన్ రాజకీయాలకు అనర్హుడే : ప్రత్తిపాటి



11

## స్థానిక అభ్యర్థుల ఎంపికపై మొదలైన కసరత్తు



3



# కనకదుర్గ అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

- దసరా మహోత్సవాల్లో మూలా నక్షత్రం వేళ సతీసమేతంగా ఇంద్రకీలాద్రికి చేరుకున్న ముఖ్యమంత్రి.
- పరివేష్టం అలంకరించి, వేదమంత్రాలు, ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన అర్చకులు.
- తొలి 6 రోజుల్లో 8 లక్షల మంది దర్శనం.. ఉత్సవాల నిర్వహణపై సీఎం ప్రశంసలు.
- "రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.. పేదరికం లేని ఏపీగా మారాలి" - అమ్మవారిని వేడుకున్న చంద్రబాబు.

11





5

'నూతన తిరుమల ఆక్వా ఇండస్ట్రీ'ని ప్రారంభించిన ఎమ్మెల్యే

# పట్టణ అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితులు ఇవే



10



శ్రీ సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వల్లూరమ్మ తల్లి

8

# కొత్తపేటలో పశువుల దాడులతో ఆందోళన!

- గోమాత మృతి.. మహిళపై దాడికి యత్నం.. విశ్రాంత ఎస్సైకు తీవ్ర గాయాలు
- రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించాలని స్థానికుల విజ్ఞప్తి

వేటపాలెం, అక్టోబరు 16: మనసులో మాట

చీరాలలో రహదారులపై పశువుల సంచారం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. వేటపాలెం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ ఎదురుగా సరస్వతి పాఠశాల సమీపంలో ఓ గోమాత



మృత్యువాత పడగా, అదే రోజు ఓ ఆవు మహిళపై దాడికి యత్నించింది. అనంతరం విశ్రాంత ఎస్సై వెలుగోలు రామకోటేశ్వరరావుపై దాడి చేయడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పశువులు రహదారులపై స్వేచ్ఛగా సంచరిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, రద్దీగా ఉండే రహదారుల సమీపంలో పశువుల సంచారం ప్రమాదకరంగా మారుతోంది. అకస్మాత్తుగా పశువులు రహదారిపైకి రావడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొంటున్నాయి. గతంలోనూ ఓ రాజకీయ నాయకుడిపై ఎద్దు దాడి చేసిన ఘటన చోటుచేసుకోగా, తాజాగా ఒకే రోజు మహిళపై ఆవు దాడికి యత్నించడం, విశ్రాంత ఎస్సైపై దాడి చేయడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది.

**అధికారులు ఇప్పటికైనా స్పందించాలి!**

పశువుల యజమానులు వాటిని రహదారులపై వదిలేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలతో పాటు మూగజీవాల ప్రాణాలను కూడా కాపాడేలా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



# పురపాలక నామినేషన్ కౌంటర్ల పరిశీలన

- పకడ్బందీ పోలీస్ బందోబస్తు: ఏ ఎస్ పి హనుమంతరావు

చిలకలూరిపేట అక్టోబర్ 16 మనసులో మాట

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కౌంటర్లను ఏ ఎస్ పి హనుమంతరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు చేపట్టిన ఏర్పాట్లను, భద్రతా చర్యలను ఆయన నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ ఎం హనుమంతరావు మాట్లాడుతూ... నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కౌంటర్ల వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేస్తూ, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు అన్ని రాజకీయ పక్షాలు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఏ ఎస్పీ కోరారు.

# వినుకొండలో వైభవంగా అమ్మవారి ఉత్సవాలు

వినుకొండ__ అక్టోబర్ ,16 (మనసులో మాట)

వినుకొండ పట్టణంలోని బోస్ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 7:30 గంటలకు మహిళలు జలకలశాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారి ఉత్సవ విగ్రహానికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు





తమ కుటుంబ సభ్యులతో కలిసి మేళతాళాల నడుమ ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష కుంకుమార్చన పూజలో మొత్తం 550 మంది మహిళలు పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించుకున్నారు. రాత్రి 7 గంటల నుండి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి భక్త బృందం చే భారీ కోలాట ప్రదర్శన నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తున్నాయి.

# జర్నలిస్టుల సంక్షేమం, భద్రతకు ఏపీయూడబ్ల్యూజే కట్టుబడి ఉంది

- త్వరలో నరసరావుపేట నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక, ప్రమాణ స్వీకారం
- రెడ్‌క్రాస్ హాల్‌లో ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం

నరసరావుపేట, అక్టోబర్ 16 (మనసులో మాట)::

జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వారి హక్కుల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్/యూనియన్ నిరంతరం ముందుంటుందని యూనియన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. నరసరావుపేట పట్టణంలోని స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో త్వరలోనే నరసరావుపేట నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం, అనంతరం పెద్ద ఎత్తున ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించడంపై సభ్యులు చర్చించి నిర్ణయించారు. అలాగే యూనియన్ భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు, క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సవాళ్లు, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటూ సమస్యల సాధనకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు




చెందిన సీనియర్, జూనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు రమణారెడ్డి,జగన్మోహన్ రెడ్డి, నాగరాజు, గంగాధర్,రాముడు, మస్తాన్ రెడ్డి, కోటేశ్వరాచారి, సాజిద్,సిద్దు,జిలాని మాలిక్, అలీ,స్వామి ,మల్లికార్జున,స్వర్ణ నాగరాజు,వినోద్,వసంత్, శ్రీనివాస్ రెడ్డి,సాంబశివరావు, చిన్న, ఆనంద్, రమణారెడ్డి, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

- **శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీషీట్లు: పోలీసుల హెచ్చరిక**

**చిలకలూరిపేట అక్టోబర్ 16 మనసులో మాట**

మండల పరిధిలోని అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారుల బృందం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించింది. రిటర్నింగ్ అధికారి పి. లీలారాణి, ఈవోఆర్డీ సాంబశివరావు, చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు, రూరల్ ఎస్సై జి. అనిల్ కుమార్ సంయుక్తంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సమస్యాత్మక కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ముందస్తు భద్రతా ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో చర్చించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, ర్యాంపులు సహా కల్పించాల్సిన కనీస మౌలిక వసతులను నిశితంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రూరల్ ఎస్సై జి. అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఓటర్లను భయాందోళనలకు గురిచేసినా, ఘర్షణలకు దిగినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అల్లర్లకు పాల్పడే వారిపై రౌడీషీట్లు తెరుస్తామని తెలిపారు. ఎన్నికలు పూర్తి ప్రశాంత, పారదర్శక వాతావరణంలో జరిగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు అధికారులకు సహకరించాలని వారు కోరారు.

## దాచేపల్లి ఎంపీపీ కూటమి అభ్యర్థిగా నెల్లూరి రమాదేవి రామకోటయ్య

**దాచేపల్లి, అక్టోబర్ 16 ( మనసులో మాట )**



రాజకీయ చైతన్యం కలిగిన దాచేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవికి కూటమి అభ్యర్థిగా సీనియర్ టిడిపి నాయకులు నెల్లూరి రమాదేవి రామకోటయ్య ఎంపికయ్యారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు అత్యంత సన్నిహితులుగా రామకోటయ్యకు పేరు ఉంది. పార్టీ కష్టకాలంలో అండగా ఉండి పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో ఆయన చురుకుగా పాల్గొని విజయవంతం చేశారు. రామకోటయ్య ఎంపిక పట్ల పలువురు నేతలు హర్షం వ్యక్తం చేశారు





# స్థానిక అభ్యర్థుల ఎంపికపై మొదలైన కసరత్తు

- **ఉలవపాడులో కూటమి నేతలతో ఎమ్మెల్యే ఇంటూరి సమావేశం**
- **జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ స్థానాల్లో సత్తా చాటాలని పిలుపు**

**కందుకూరు అక్టోబర్ 16, (మనసులోమాట)**

కందుకూరు నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల సందడి మొదలైంది. జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ స్థానాల్లో అభ్యర్థుల ఎంపికకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కసరత్తు ప్రారంభించారు. అందులో భాగంగా, ఉలవపాడు మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల ముఖ్య నేతలతో... ఉలవపాడులో ఎమ్మెల్యే నాగేశ్వరరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముందుగా అభ్యర్థుల ఎంపికపై, స్థానిక నేతల అభిప్రాయాలు తీసుకున్నారు. MLA నాగేశ్వరావు మాట్లాడుతూ.... ఈనెల 21 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. గెలుపే లక్ష్యంగా, స్థానికుల అభిప్రాయాలతోనే అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. మూడు పార్టీల నాయకులు పరస్పరం సహకరించుకుంటూ, ప్రతి స్థానాన్ని గెలుచుకునేలా కృషి చేయాలని కోరారు.

అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరావు , ఎంపీటీసీ స్థానాల వారీగా నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా పలువురు ఆశావహులు ఎమ్మెల్యే గారిని కలిసి తమకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సీనియారిటీ, కష్టపడే తత్వంతో పాటు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులనే అభ్యర్థులుగా ఎంపిక చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. మండలంలో జడ్పిటిసి, ఎంపీపీ సహా 15 ఎంపీటీసీ స్థానాలు గెలుచుకునేలా కష్టపడాలని నేతలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు సూచించారు. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించి అత్యధిక మెజారిటీలతో కూటమి అభ్యర్థులు గెలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉలవపాడు పంచాయతీ కొల్లూరుపాడు ఎస్సీ కాలనీకి చెందిన వెలిచెర్ల రఘురామయ్య, ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్చార్జిలు పోలుబోయిన శ్రీనివాసులు, బెల్లం కృష్ణమోహన్, ఏఎంసీ డైరెక్టర్ అమ్మనబ్రోలు మాధవ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దసాని మహేంద్ర, మండల జనసేన అధ్యక్షుడు అయ్యప్ప, బిజెపి అధ్యక్షుడు రాంబాబు, అన్ని గ్రామాల నేతలు హాజరయ్యారు.

# గుంటూరు మేయర్ పదవి కాపులకు కేటాయించాలి

- **సీఎం చంద్రబాబుకు కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు బహిరంగ లేఖ**
- **గుంటూరు జిల్లాలో కాపులకు రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం అన్యాయం**

**గుంటూరు అక్టోబర్ 16 (మనసులో మాట ):**

గుంటూరు నగర మేయర్ పదవిని కాపు సామాజిక వర్గానికి కేటాయించాలని కోరుతూ కాపు పొలిటికల్ జేఏసీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బహిరంగ లేఖ రాశారు. గుంటూరు జిల్లాలో కాపు సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, సామాజిక న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన తన లేఖలో కోరారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గుంటూరు జిల్లాలో పార్లమెంటు సభ్యుడు, శాసనసభ్యుడు, శాసనమండలి సభ్యుడు, మంత్రి, మేయర్ వంటి కీలక పదవుల్లో కాపు సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేకుండా పోవడం ఇదే తొలిసారని వేల్పూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన వర్గాల్లో ఒకటైన కాపులకు రాజకీయ పదవుల కేటాయింపులో న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఒకే సామాజిక వర్గానికి మూడు మంత్రి పదవులా?**

గుంటూరు జిల్లాలో నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, పెమ్మసాని చంద్రశేఖర్ మంత్రులుగా ఉండటాన్ని ప్రస్తావిస్తూ, ఒకే సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు నేతలకు మంత్రి పదవులు దక్కడం, మరోవైపు కాపులకు కీలక పదవుల్లో ప్రాతినిధ్యం లేకపోవడం ఏమిటని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఈ పరిస్థితి సామాజిక న్యాయానికి విరుద్ధమని ఆయన తన లేఖలో అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం రాజ్యాంగానికి ఆత్మ వంటిదని, ప్రతి వర్గానికి సముచిత ప్రాతినిధ్యం కల్పించినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం ఉంటుందని వివరించారు.

**గత ప్రభుత్వంపై విమర్శలు**

గత ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని సమాధి చేసిందని ఆరోపించిన వేల్పూరి శ్రీనివాసరావు, అదే తరహాలో గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గతంలో జరిగిన తప్పిదాలను పునరావృతం చేయకుండా ప్రస్తుత ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. గుంటూరు జిల్లాలో కాపు సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన గుర్తింపు, ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇతర జిల్లాలకు కాపులు వలస వెళ్లారా? వారి జనాభా, రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోందా? అని ప్రశ్నించారు.

**మేయర్ పదవిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి**



గుంటూరు నగర మేయర్ పదవిని కాపు సామాజిక వర్గానికి కేటాయించాలని వేల్పూరి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. సామాజిక న్యాయం విషయంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని, అన్ని వర్గాలకు సముచిత అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు మేయర్ పదవి కేటాయింపులో సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, కాపు సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేలా ముఖ్యమంత్రి చొరవ చూపాలని ఆయన తన బహిరంగ లేఖలో కోరారు.

# గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికలు.. నామినేషన్ల స్వీకరణ

- ఈ నెల 16 నుంచి 18 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరణ.. మేయర్ అభ్యర్థి నామినేషన్‌కు ప్రత్యేక కేంద్రం

**గుంటూరు, అక్టోబర్ 16 మనసులో మాట ::**

గుంటూరు నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. వార్డు కార్పొరేటర్ అభ్యర్థులు ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల లోపు తమకు కేటాయించిన వార్డుల పరిధిలోని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్లు దాఖలు చేయవచ్చని ప్రకటించారు. మేయర్ అభ్యర్థిగా పోటీ చేయదలచిన వారు బృందావన్ గార్డెన్స్‌లోని జీఎంసీ సర్కిల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎం.ఎల్. నరసింహారావుకు నామినేషన్ సమర్పించాల్సి ఉంటుంది. కార్పొరేటర్ అభ్యర్థుల కోసం నగరంలోని వివిధ ప్రాంతాల్లో రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను ఏర్పాటు చేశారు.

**వార్డుల వారీగా రిటర్నింగ్ అధికారులు**

నామినేషన్ల స్వీకరణ కోసం వార్డులను అధికారులకు కేటాయించారు. అభ్యర్థులు తమ వార్డుకు సంబంధించిన రిటర్నింగ్ అధికారి, కార్యాలయ చిరునామాను ముందుగానే తెలుసుకుని నామినేషన్లు సమర్పించాలి.

**వార్డులు, రిటర్నింగ్ అధికారులు, కార్యాలయాల వివరాలు:**

1. శ్రీనివాసరావు రాగిడి: 1, 75, 76 వార్డులు — ఎన్.టి.ఆర్. నగర్07, అరుంధతి నగర్, 5వ లైన్.
2. ప్రభాకరరావు గంగాధరి: 2, 3, 4 వార్డులు — అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం, ఎల్.బి. నగర్ వాటర్ ట్యాంకులు, పాత గుంటూరు.
3. అనిల్ కుమార్ మహేశ్వర్ల: 5, 6, 12 వార్డులు — శ్రీకృష్ణ కల్యాణ మండపం, పాత గుంటూరు.
4. కోటేశ్వరరావు మన్నవ: 13, 14, 15 వార్డులు — చిన్న యాదవ్ స్కూల్, యాదవ్ బజార్, పాత గుంటూరు.
5. సుధాకర్ సత్యపతి: 17, 18, 20 వార్డులు — సాయికృష్ణ నగర్, ఉత్తర వారి వీధి.
6. బ్రహ్మ సాయి పోలురి: 19, 21, 22 వార్డులు — చౌత్ర డొన్01, ఐ.పి.డి. కాలనీ మెయిన్ రోడ్డు.
7. శివకృష్ణ రెడ్డి మల్లంపటి: 7, 11, 16 వార్డులు — గుంటూరు ఈస్ట్ తహసీల్దార్ కార్యాలయం, బి.ఆర్. స్టేడియం వాటర్ ట్యాంకుల పక్కన.
8. శివన్నారాయణ చాగంటి: 8, 9, 10 వార్డులు — ఎన్.టి.ఆర్. నగర్ 02, కొత్తపేట, సనక్కాయల ఫ్యాక్టరీ రోడ్డు.
9. రత్నశేఖర్ సవనం: 24, 30, 31 వార్డులు — పార్వతీపురం, జి.టి. రోడ్డు, ఆర్చ్ సమీపంలో.
10. చంద్రశేఖర్ లెల్ల: 23, 25, 26 వార్డులు — చౌత్ర డొన్3, ఏటుకూరు రోడ్డు.
11. గురిజాల శెట్టి: 27, 28, 29 వార్డులు — అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం, నల్లచెరువు వాటర్ ట్యాంకులు, ఆర్. అగ్రహారం.
12. శ్రీవాణి తొండాపి: 32, 34 వార్డులు — ఏఎంసీ మార్కెట్ యార్డు, దుర్గానగర్, నరసరావుపేట రోడ్డు.
13. నాగరాజు మానేం: 35, 36, 52 వార్డులు — అంకిరెడ్డిపాలెం పాత పంచాయతీ కార్యాలయం.



14. రాజాకుమార్ మంగం: 33, 39, 40 వార్డులు — ఎన్.జి.ఓ. కాలనీ03, రామిరెడ్డి నగర్ మెయిన్ రోడ్డు.
15. బ్రహ్మయ్య పాలకీర్తి: 37, 38, 50 వార్డులు — ఎన్.జి.ఓ. కాలనీ 08, వెంకటరమణ కాలనీ, 2వ లైన్.
16. హరికృష్ణ మారెళ్ల: 47, 48, 49 వార్డులు — బృందావన్ గార్డెన్స్04, జీఎంసీ యోగా భవనం, కుందుల రోడ్డు.
17. శ్రీనివాస నాయక్ పతులోతు: 41, 42, 43 వార్డులు — బ్రాడీపేట02, 2/10 లైన్.
18. పార్వతి బాదిరెడ్డి: 44, 46 వార్డులు — బ్రాడీపేట01, 2/3 లైన్, రమణపేట.
19. సీనారెడ్డి కొత్త: 45, 51, 55 వార్డులు — బృందావన్ గార్డెన్స్03, 5వ లైన్.
20. సువర్చల నహరి: 53, 62, 63 వార్డులు — రెడ్డిపాలెం01, సీతయ్య దొంక, విద్యానగర్ 1వ లైన్.
21. సంపత్ కుమార్ నూతలపాటి: 54, 56, 57 వార్డులు — వికాస్ నగర్, శ్రీరామ్ నగర్01, సాయిబాబా రోడ్డు.
22. ఉమా మహేశ్వరి చోడ: 58, 59, 60 వార్డులు — శానిటరీ కార్యాలయం, 2వ లైన్, నాయుడుపేట, కొరిటపాడు.
23. రమేష్ వున్నం: 64, 65, 66 వార్డులు — గోరంట్ల01, సున్నపు బట్టీల సెంటర్.
24. శ్రీనివాసరావు పొన్నేకంటి: 61, 68, 69 వార్డులు — భారత్‌పేట01, భారత్‌పేట 6వ లైన్, అమరావతి రోడ్డు.
25. నరేంద్రబాబు వల్లేపు: 67, 70, 71 వార్డులు — అమరావతి రోడ్డు 03, వసంతరాయపురం మెయిన్ రోడ్డు.
26. వెంకట లక్ష్మీ ప్రసాద్ ఆనంగి: 72, 73, 74 వార్డులు — అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం, నెహ్రూ నగర్ వాటర్ ట్యాంకులు.

**అభ్యర్థులకు కీలక సూచన**

నామినేషన్ దాఖలు చేయదలచిన అభ్యర్థులు తమ వార్డుకు కేటాయించిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ముందుగానే నిర్ధారించుకోవాలి. నిర్ణీత సమయానికి నామినేషన్ పత్రాలు, అవసరమైన ధ్రువపత్రాలతో హాజరుకావాలి. చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని అభ్యర్థులు భావిస్తున్నారు.

# దసరా నవరాత్రులు ఏడో రోజు శ్రీ కనకదుర్గ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి గా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 16 ( మనసులో మాట)**

దసరా మహోత్సవాలలో ఏడో రోజు ఆశ్వీజశుద్ధ సప్తమి శ్రీ కనకదుర్గ అమ్మవారు భక్తులకు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో ఇవ్వనున్నారు.
శ్రీ మహాలక్ష్మీ దేవి మంగళప్రదమైన దేవత ఈ మహాలక్ష్మి దేవి జగన్మాత మహాలక్ష్మీ స్వరూపంలో దుష్ట రక్షస సంహారాన్ని చేయడం ఒక అద్భుత ఘట్టం. మూడు శక్తులలో ఒక శక్తి అయినా శ్రీ మహాలక్ష్మి అమితమైన పరాక్రమాన్ని చూపించి, హల్లుడు అనే రాక్షసుడిని సంహరించింది. లోకస్థితి కారినిగా ధన,ధాన్య,ధైర్య, విజయ,విద్య,సౌభాగ్య, సంతాన,గజలక్ష్మిలుగా వరాలు ప్రసాదించే అష్ట లక్ష్మీ సమిష్టి రూపమైన అమృత స్వరూపునిగా శ్రీ దుర్గమ్మ మహాలక్ష్మీ దేవిగా భక్తులను అనుగ్రహిస్తుంది. శ్రీ మహాలక్ష్మీదేవి అమ్మవారి దర్శించడం వలన భక్తులందరికీ అష్టైశ్వర్య ప్రాప్తి విజయం లభిస్తాయి. మహాలక్ష్మీ దేవీ అమ్మవారికి క్షీరాన్నం,క్షీరం,పూర్ణపు బూరెలు,రవ్వ కేసరి దద్దోజనం,ఫలాలు ప్రీతికరం. ఎరుపు రంగు పసుపు మరియు బంగారు వర్ణ వస్త్రాలు అమ్మవారికి ప్రీతికరం అమ్మవారిని తామర పూలు గులాబీలు,మల్లెలు, కనకాంబరం పువ్వులతో పూజించటం శ్రేష్టం .



# మున్సిపల్ పీఠంపై రసవత్తర పోరు

- జనసేనలో మొదలైన టికెట్ పంచాయితీ

**చిలకలూరిపేట అక్టోబర్ 16 మనసులో మాట**

స్థానిక పురపాలక సంఘంలో కూటమి పొత్తుల సర్దుబాటులో భాగంగా చైర్‌పర్సన్ స్థానం జనసేన పార్టీకి దక్కడంతో, అభ్యర్థి ఎంపిక వ్యవహారం తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. స్థానం ఖరారైన కొద్ది గంటల్లోనే పార్టీలో ఆశావహుల మధ్య పోటీ తీవ్రరూపం దాల్చడంతో స్థానిక రాజకీయం ఒక్కసారిగా భగ్గుమంది. తొలుత జనసేన తరఫున మండలనేని పద్మావతి అభ్యర్థిత్వం దాదాపు ఖరారైనట్లు ప్రచారం సాగింది. అయితే ఈ వార్త వెలువడిన కొద్ది గంటల్లోనే పోటీ గా తెరపైకి ఇతర బలమైన ఆశావహులు వచ్చి చేరారు. పురుషోత్తపట్నానికి చెందిన నియోజకవర్గ స్థాయి నేత రాజా రమేష్ తన సతీమణికి చైర్‌పర్సన్ టికెట్ కేటాయించాలని పట్టుబడుతుండగా, మరోవైపు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యక్తి బైరా దిలీప్ చక్రవర్తి సైతం గట్టి ప్రయత్నాలు మొదలుపెట్టారు. తన సతీమణి ఉన్నత విద్యావంతురాలు, వైద్యురాలు (డాక్టర్) కావడంతో పట్టణాభివృద్ధికి ఆమె సరైన నాయకురాలవుతారని బైరా దిలీప్ చక్రవర్తి అధిష్ఠానం వద్ద ప్రతిపాదనలు పెట్టినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, పార్టీ పెద్దల నుంచి తమకే స్పష్టమైన హామీ లభించిందని, టికెట్ దాదాపు ఖరారైపోయిందని ఆయన వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తుండటంతో స్థానిక శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ముగ్గురు బలమైన నాయకుల కుటుంబాల మధ్య టికెట్ పోరు ముదరడంతో జనసేన అధిష్ఠానానికి ఈ నిర్ణయం తలనొప్పిగా మారింది. పద్మావతి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తారా? లేక వర్గపోరు నేపథ్యంలో సమీకరణాలు మారి బైరా దిలీప్ చక్రవర్తి కుటుంబానికి ఈ పదవి దక్కుతుందా? లేక రాజా రమేష్ వర్గం పైచేయి సాధిస్తుందా? అన్నది ఇప్పుడు నియోజకవర్గవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. తుది నిర్ణయం ఎవరికి అనుకూలంగా వస్తుందో వేచి చూడాల్సిందే.



# నూజెండ్ల మండలంలో ఎన్నికల అధికారి పర్యటన

**వినుకొండ __అక్టోబర్, 16 (మనసులో మాట)**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వినుకొండ మండలంలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఎన్నికల అధికారి హిరాలాల్ మండలంలోని నరకాయపాలెం, బ్రాహ్మణపల్లి, వింఠ రాజు పల్లి ,దొండపాడు, తిమ్మాయపాలెం గ్రామాలలో పర్యటించి పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు .గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ఎన్నిసి (MCC)నియమ నిబంధనలను గురించి అవగాహన కల్పించారు. మరియు గ్రామాల్లో ఎన్నికలు శాంతియుతంగా జరుకుటకు పీస్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి .శ్రీనివాసరావు, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు



# పురపాలక సంఘ చైర్మన్ అభ్యర్థిగా రావు రామతులసి నామినేషన్

- **తొలి రోజే నామినేషన్ దాఖలు చేసిన నవతరం పార్టీ అభ్యర్థి**

**చిలకలూరిపేట అక్టోబర్ 16 మనసులో మాట**

పట్టణ పురపాలక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన తొలిరోజే నవతరం పార్టీ తరఫున పురపాలక చైర్మన్ అభ్యర్థిగా రావు రామతులసినామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు,ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు స్వీకరించారు. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన తొలిరోజే నామినేషన్ దాఖలు చేయడం ద్వారా నవతరం పార్టీ ఎన్నికల బరిలో తన ఉనికిని చాటుకుంది.ఈ పరిణామంతోచిలకలూరిపేట పట్టణ రాజకీయాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఈ సందర్భంగా రావు రామతులసిమాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.చిలకలూరిపేట ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ప్రజల అవసరాలు, ఆకాంక్షలకుఅనుగుణంగా పని చేయడమే తమ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల అజెండానే ప్రధానంగా తీసుకొని ఎన్నికల బరిలోకి దిగుతున్నామని ఆమె స్పష్టం చేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన తొలిరోజే రావు రామతులసి నామినేషన్ దాఖలు చేయడంతో పట్టణంలో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి.





# 'నూతన తిరుమల ఆక్వా ఇండస్ట్రీ'ని ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, అక్టోబర్ 16 (మనసులో మాట)::**

స్థానికంగా పరిశ్రమలు, వ్యాపార సంస్థలు విస్తరించడం ద్వారానే యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నియోజకవర్గం ఆర్థికంగా బలోపేతమవుతుందని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. నరసరావుపేట - కోటప్పకొండ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'నూతన తిరుమల ఆక్వా ఇండస్ట్రీ' ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి యూనిట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆక్వా రంగానికి అనుబంధంగా ఆధునిక సాంకేతికతతో కూడిన యూనిట్లు రావడం అభినందనీయమన్నారు. నాణ్యమైన ఉత్పత్తులను రైతులకు, వినియోగదారులకు అందిస్తూ సంస్థ ఉత్తమ ప్రమాణాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వ్యాపారవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరఫున ఎల్లవేళలా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయం

- **టీడీపీ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం**
- **ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే చదలవాడ**

**నరసరావుపేట, అక్టోబర్ 16 (మనసులో మాట)::**

ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) వేదికగా నిలుస్తుందని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. స్థానిక నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని నియోజకవర్గ ప్రజల నుంచి నేరుగా అర్జీలు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వినతిపత్రాలు అందజేసిన ప్రజలతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం తక్షణ పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా సత్వరమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద



బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు ప్రజా సమస్యల పట్ల వేగంగా స్పందించాలని సూచించారు. ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల శాశ్వత పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఎన్నికల ప్రచార అనుమతులకు సింగిల్ విండో సేవలు

- **ఒకే చోట దరఖాస్తు.. 24 గంటల్లో అనుమతుల మంజూరు**
- **అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలి: కమిషనర్ మయూర్ అశోక్**

**గుంటూరు, అక్టోబర్ 16 మనసులో మాట :**

గుంటూరు నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ప్రచార అనుమతులు సులభంగా అందించేందుకు సింగిల్ విండో కౌంటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు నగర కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కె. మయూర్ అశోక్ తెలిపారు. ప్రచారానికి అవసరమైన అనుమతుల కోసం వివిధ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు, ఊరేగింపులు చేపట్టడం, లౌడ్‌స్పీకర్లను వినియోగించడం వంటి వాటికి అవసరమైన అనుమతుల కోసం ఈ కౌంటర్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు.

**ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు**

గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఉపా సెల్ ఫెసిలిటేషన్ కేంద్రంలో సింగిల్ విండో సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. దరఖాస్తులను ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తారు. దరఖాస్తు సమర్పించిన 24 గంటల్లోగా పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని అనుమతుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి అవసరమైన అనుమతులను సకాలంలో పొందేందుకు ఈ సదుపాయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

**నిబంధనలు పాటిస్తూ ప్రచారం నిర్వహించాలి**

నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సింగిల్ విండో కౌంటర్ సేవలను వినియోగించుకోవాలని కమిషనర్




సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, అనుమతులు పొందిన తర్వాతే సంబంధిత కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అధికారులకు సహకరించాలని కోరారు.





# చిన్నారులకు మహేష్ బాబు ఫౌండేషన్ అండ

- **ఆంధ్రా హాస్పిటల్స్, మహేష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం**

**నరసరావుపేట, అక్టోబర్ 16 (మనసులో మాట)::**

నరసరావుపేట పట్టణంలోని పల్నాడు రోడ్డులో గల శ్రీ త్రికోటేశ్వర స్కాన్ సెంటర్ వేదికగా ఆంధ్రా హాస్పిటల్స్, మహేష్ బాబు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత చిన్నపిల్లల వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరానికి ముఖ్య అతిథిగా ఆంధ్రా హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు డాక్టర్ డి.లింగస్వామి హాజరై, సుమారు 25 మంది చిన్నారులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగస్వామి మాట్లాడుతూ గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్న పిల్లల తల్లిదండ్రులు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాధి తీవ్రత ఉన్న పిల్లలను గుర్తించి, సూపర్ స్టార్ మహేష్ బాబు ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హీరో కృష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎండి. ఫారూఖ్ బాబు మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శుక్రవారం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని చిన్నారుల ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. అనంతరం నిస్వార్ధ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ డి. లింగస్వామిని సూపర్ స్టార్ కృష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎండి. ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ అభిమానులు సిహెచ్. చిన్నికృష్ణ, ఎస్కే. సుభాని, డి. నాగేశ్వరరావు, జి.కోటేశ్వరరావు, మన్నేపల్లి శ్రీను, ఎస్కే.సుభాని, ఎస్కే. బాజీలతో పాటు ఆంధ్రా హాస్పిటల్స్ రిలేషన్ మేనేజర్ ప్రసాద్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరువు సహాయక చర్యలను తక్షణమే చేపట్టి రైతులను ఆదుకోవాలి

- **ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం యడ్లపాడు మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్**

**యడ్లపాడు అక్టోబర్ 16 మనసులో మాట**

కరువు పరిస్థితుల కారణంగా వ్యవసాయ రంగంపై ఆధారపడిన రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరింది.రైతులు తీసుకున్న పంట రుణాలను రద్దు చేయడంతో పాటు, రబీ సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయాలని సమావేశం తీర్మానించింది.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి రామారావు మాట్లాడుతూ, ప్రభుత్వం యడ్లపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినప్పటికీ,ఇప్పటివరకు రైతులకు ఉపయోగపడే కరువు సహాయక చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు.కరువు పరిస్థితుల్లో రైతులు పంటల సాగు, పెట్టుబడులు,రుణాల చెల్లింపుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కేవలం కరువు మండలంగా ప్రకటించడంతో సరిపెట్టకుండా క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**పంట రుణాలు రద్దు చేసి రైతులను ఆదుకోవాలి**

వ్యవసాయం కోసం రైతులు బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న పంట రుణాలను రద్దు చేయాలని కల్లూరి రామారావు కోరారు.పంటల సాగుకు పెట్టిన పెట్టుబడులు తిరిగి రాకపోవడం ,వ్యవసాయ ఖర్చులు పెరగడం వంటి సమస్యలతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రుణాల భారం రైతులపై మరింత ఒత్తిడిని పెంచుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రుణాల రద్దుపై చర్యలు తీసుకోవాలని కోరారు.రబీ సాగుకు ఉచితంగా ఎరువులు,విత్తనాలు రానున్న రబీ సీజన్‌లో రైతులు సాగు పనులు చేపట్టేందుకు అవసరమైన ఎరువులు,విత్తనాలను ఉచితంగా అందించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడుల ఖర్చు పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.కరువు ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు ప్రత్యేక సహాయం అందించి, సాగు పనులు సజావుగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

**గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలి**

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గిన సమయంలో కూలీలు ఉపాధి లేక ఇబ్బందులు పడకుండా ఉపాధి హామీ పథకం కింద పనులను విస్తృతంగా చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది. గ్రామాల్లో పనులు కల్పించడం ద్వారా వ్యవసాయ కూలీలకు ఆదాయం లభించడంతో పాటు, గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులను గ్రామాల్లో అవసరాలకు అనుగుణంగా చేపట్టి, కూలీలకు పని కల్పించాలని కోరారు.



**రీ సర్వే సమస్యలను పరిష్కరించాలి**

భూముల రీ సర్వే సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని కల్లూరి రామారావు డిమాండ్ చేశారు. భూముల సర్వే, రికార్డుల నమోదు తదితర అంశాల్లో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని సూచించారు. రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.నవంబర్ 14వ తేదీ చిలకలూరిపేట వస్తున్న ఆల్ ఇండియా కిసాన్ సభ అఖిల భారత జాతను సందర్భంగా చిలకలూరిపేట లో జరిగే సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, కల్లూరి రామస్వామి, నంబూరు బాబు, సుభాని,అంకమ్మ రావు, నరసింహారావు,అప్పారావు తదితరులు పాల్గొన్నారు. మండలం

# వినుకొండ పుర పోరులో వైసిపి ,సిపిఐ పొత్తు

- కూటమి అరాచకాలపై ఉమ్మడి పోరు: వినుకొండలో వైఎస్సార్‌సీపీ, – సీపీఐ సమరశంఖం
- 31 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ, 5 చోట్ల సీపీఐ: వినుకొండ పురపోరులో సీట్ల పంపకం పూర్తి!

**వినుకొండ __అక్టోబర్, 16 (మనసులో మాట)**

వినుకొండ మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) మధ్య పొత్తు కుదిరింది. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 36 వార్డులకు గాను వైఎస్సార్‌సీపీ 31 స్థానాల్లో, సీపీఐ 5 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించాయి. పురపాలక సంఘ చైర్మన్ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఉన్న పి.ఎస్. ఖాన్‌కు సీపీఐ పూర్తి మద్దతు ప్రకటించింది.



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఇరు పార్టీల ముఖ్య నేతల మధ్య శుక్రవారం జరిగిన చర్చలు విజయవంతమయ్యాయి. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యుడు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, పట్టణంలో కూటమి ప్రభుత్వం సాగిస్తున్న అక్రమాలు, ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకోవడానికే ఈ పొత్తు కుదిరిందని తెలిపారు. ఖాన్ సౌమ్యుడని, ఎల్లప్పుడూ ప్రజాసేవకే ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తి అని పేర్కొన్నారు. గతంలో వినుకొండలో తాగునీటి సమస్యను పరిష్కరించి ట్యాంకర్ల సంస్కృతికి స్వస్తి పలికామని గుర్తుచేశారు. కూటమి నేతలు పట్టణ ఆస్తులను సైతం అమ్ముకునే పరిస్థితికి దిగజారారని విమర్శించారు. చైర్మన్ అభ్యర్థి పి. ఎస్ .ఖాన్‌ను ఫ్యాన్ గుర్తుపై, సీపీఐ పోటీ చేస్తున్న 5 వార్డుల్లో 'కంకి కొడవలి 'గుర్తుపై గెలిపించాలని ప్రజలను కోరారు. సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ. మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీతో జరిగిన చర్చలు ఫలప్రదమయ్యాయని తెలిపారు. తమ పార్టీకి కేటాయించిన స్థానాలతో పాటు చైర్మన్ అభ్యర్థి పి.ఎస్. ఖాన్ విజయం కోసం సైనికుల్లా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ పొత్తు మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీపీఐ నేత సండ్రపాటి సైదా మాట్లాడుతూ, చైర్మన్ అభ్యర్థి ఖాన్‌కు ఒక ఓటు, సంబంధిత వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థులకు మరో ఓటు వేసి గెలిపించేలా పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, న్యాయవాది ఎం.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాగిస్తున్న దుర్మార్గ చర్యలను వ్యతిరేకిస్తూ ప్రజాహితం కోసం సీపీఐ ముందుకు రావడం శుభపరిణామమన్నారు. వినుకొండ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మైనారిటీ వర్గానికి చెందిన పి.ఎస్. ఖాన్‌కు చైర్మన్ అవకాశం కల్పించడం అభినందనీయమని తెలిపారు. సీపీఐకి కేటాయించిన 1, 9, 22, 27, 31 వార్డుల్లో కంకి కొడవలి అభ్యర్థులను, చైర్మన్ పదవికి ఫ్యాన్ గుర్తుపై పోటీ చేస్తున్న ఖాన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ చర్చల్లో వైఎస్ఆర్సిపి నేతలు అంజిరెడ్డి, బాలిరెడ్డి, సీపీఐ నేతలు బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, రాయబారం వందనం, మహంకాళి సుబ్బారావు, మల్లి పాల్గొన్నారు.

# వినుకొండలో తొలిరోజు మూడు నామినేషన్లు

**వినుకొండ ,_అక్టోబర్, 16 (మనసులో మాట)**

వినుకొండ పురపాలక సంఘం ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియలో భాగంగా తొలి రోజు శుక్రవారం నాడు మూడు వార్డుల నుండి కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తొలుత 6వ వార్డు నుండి కౌన్సిలర్ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా దేవరపల్లి కిషోర్ నామినేషన్ దాఖలు చేయగా రెండవ వార్డ్ నుండి కౌన్సిలర్ స్థానానికి వైసీపీ ఎన్. ఏడుకొండలు, అలాగే 32 వ వార్డు నుండి కౌన్సిలర్ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా అత్తర్ షేక్ నాగుల్ వలి లు నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో తొలిరోజు నామినేషన్ల సంఖ్య మూడుకు చేరుకుంది ఇదిలా ఉండగా అధికార కూటమి పక్షాన ఒక నామినేషన్ కూడా దాఖలు కాకపోవడం గమనార్హం. ప్రతిపక్ష వైసిపి నుండి చైర్మన్ అభ్యర్థి అభ్యర్థిని ప్రకటించడంతోపాటు తొలిరోజు రెండు కౌన్సిల్ స్థానాలకు ఆ పార్టీ నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం ద్వారా ముందంజలో ఉన్నట్టు తెలుస్తుంది అయితే అధికారపక్షం అభ్యర్థుల ఎంపికలో మీనా వేషాలు లెక్కించడం కూటమి వర్గాల్లో అసహనం చోటు చేసుకుంటుంది



## జనసేన పార్టీ కార్యాలయంలో కొండేపి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తల సమావేశం

**టంగుటూరు అక్టోబర్ 16, (మనసులోమాట)**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఒంగోలు పార్లమెంటు కమిటీ సభ్యులు బనావత్తిన రాజేష్, గూడా శశిభూషణ్ , కాసుల శ్రీకాంత్ మరియు కొండేపి అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్తలు కనపర్తి మనోజ్ కుమార్ , కందుకూరి రాంబాబు పిల్లిపోగు పీటర్ బాబు కలసి సమావేశం నిర్వహించారు. అతి తొందరలో జరగబోవు స్థానిక ఎన్నికల్లో ఎవరైతే పోటీ చేయాలి అని ఆశాభావం వ్యక్తపరుస్తున్నారో ప్రతి ఒక్కరి దగ్గర పూర్తి సమాచారం సేకరించి పార్లమెంటు కమిటీ ద్వారా పార్టీ అధిష్టానం దృష్టికి సమాచారాన్ని ఇవ్వడం జరుగుతుంది, మన కొండేపి నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ఉన్నటువంటి జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, పోటీ చేయాలి అనుకునే అభ్యర్థులు, పార్టీ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకున్న అభ్యర్థులు, మాజీ మండల అధ్యక్షులు, మాజీ మండలాల కమిటీ సభ్యులు, నిర్వాహక్ దళ్ 32 మంది సభ్యులు, సపోర్ట్ టీం 5 మంది సభ్యులు ప్రతి ఒక్కరు 18-10-2026 ఆదివారం ఉదయం 10 గంటలకు పొన్నలూరు మండలంలో జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి తప్పనిసరిగా హాజరవ్వాల్సిందిగా తెలియపరుస్తున్నాము అని ఈరోజు జరిగిన ఈ సమావేశంలో చర్చించుకున్న అంశాలు.

**ముఖ్య గమనిక**

స్థానిక ఎన్నికల్లో పోటీ చెయ్యాలి అనుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు పొన్నలూరు మండలంలో జనసేన పార్టీ కార్యాలయానికి పూర్తి సమాచారంతో (బయోడేటా తో)జనసేన పార్టీ సభ్యత్వం నెంబర్ తో సహా రావలెను.

# గుంటూరులో తొలి రోజు 8 నామినేషన్లు

- టీడీపీ నుంచి ఆరు.. స్వతంత్ర అభ్యర్థులుగా రెండు దాఖలు
- 19న నామినేషన్ల పరిశీలన.. అనంతరం తుది అభ్యర్థుల జాబితా ప్రకటన

**గుంటూరు, అక్టోబర్ 16, మనసులో మాట:**

గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. తొలి రోజైన శుక్రవారం మొత్తం ఎనిమిది నామినేషన్లు దాఖలైనట్లు నగర కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కె. మయూర్ అశోక్ వెల్లడించారు. వీటిలో తెలుగుదేశం పార్టీ తరఫున ఆరు నామినేషన్లు, స్వతంత్ర అభ్యర్థులుగా రెండు నామినేషన్లు అందినట్లు తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని 76 వార్డులకు సంబంధించి ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. ఈ నెల 16, 17, 18 తేదీల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తొలి రోజే ఎనిమిది నామినేషన్లు దాఖలు కావడంతో ఎన్నికల ప్రక్రియలో తొలి అడుగు పడింది.

**వార్డుల వారీగా నామినేషన్ల వివరాలు**

తెలుగుదేశం పార్టీ తరఫున 45వ, 53వ, 54వ, 62వ వార్డుల నుంచి ఒక్కొక్క నామినేషన్ దాఖలైంది. 57వ వార్డు నుంచి రెండు నామినేషన్లు అందాయి. దీంతో టీడీపీ తరఫున మొత్తం ఆరు నామినేషన్లు నమోదయ్యాయి.

ఇక స్వతంత్ర అభ్యర్థులుగా 16వ వార్డు నుంచి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తంగా తొలి రోజు ఎనిమిది నామినేషన్లు అందినట్లు అధికారులు వెల్లడించారు.

**19న నామినేషన్ల పరిశీలన**

దాఖలైన నామినేషన్ పత్రాలను ఈ నెల 19న పరిశీలించనున్నట్లు కమిషనర్ కె. మయూర్ అశోక్ తెలిపారు. నామినేషన్లలో అభ్యర్థులు సమర్పించిన వివరాలు, సంబంధిత పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించిన అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ నుంచి పరిశీలన, తదుపరి ఎన్నికల ప్రక్రియ వరకు అన్ని దశలను ఎన్నికల నియమావళికి అనుగుణంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అభ్యర్థులు నిర్దేశిత గడువులో నామినేషన్లు దాఖలు చేయాలని, ఎన్నికల నిబంధనలను పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.




గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో రానున్న రోజుల్లో మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది. ఈ నెల 18 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుండగా, 19న జరిగే పరిశీలన అనంతరం పోటీలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత రానుంది.

మనసులో మాట







# అవకాశాలను అందిపుచ్చుకోండి

**గుంటూరు, అక్టోబర్ 16**
**మనసులో మాట :**

అమరావతి ప్రాంతంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని పెట్టుబడిదారులను రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ కోరారు. అమరావతి ఎస్.ఆర్.ఎం విశ్వవిద్యాలయంలో శుక్రవారం సి.ఐ.ఐ ప్రాంతీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయని, రాష్ట్ర జి.డి.పికి 35 శాతం సమకూర్చుతుందన్నారు. 2030, 2035, 2047 సంవత్సరాలకు సాధించాల్సిన ఆర్థిక అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం జరిగిందని చెప్పారు. సుస్థిర, సమ్మిళిత అభివృద్ధి సాధించుటకు ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు . ఈ ప్రాంతంలో వివిధ రకాల 46 ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని, 26 ఎం.ఎస్.ఎం.ఇలకు 480 ఎకరాలు కేటాయించడం జరిగిందని వివరించారు. మచిలీపట్నం పోర్టు అనుసంధానంగా ఉంటుందని అన్నారు. ప్రకాశం జిల్లాలో బి.పి.సి.ఎల్ రిఫైనరీ, దోనేపూడిలో భారత డైనమిక్స్ సంస్థ యూనిట్ రానుందని చెప్పారు. పర్యాటక రంగంలో కూడా పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమరావతి ప్రాంతం ప్రధాన ఆర్థిక అభివృద్ధి ప్రాంతంగా ఎదుగుతుందని చెప్పారు. రాష్ట్ర శిఖలో అమరావతి కిరీటంగా నిలవనుందన్నారు. ఆర్థిక, పెట్టుబడి, సుస్థిర అభివృద్ధి, జీవన ప్రమాణాల మెరుగు వంటి అంశాల కలయికగా అమరావతి ప్రాంతం అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. హై స్పీడ్ ట్రైన్స్ తో పాటు సమీకృత మౌళిక సదుపాయాలు వస్తున్నాయని చెప్పారు. అభివృద్ధికి అవకాశాలు గల రంగాలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ పోర్టులు, షిప్ బిల్డింగ్ క్లస్టర్ లు, ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ లు రానున్నాయన్నారు. ప్రభుత్వం విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ఆర్థిక అభివృద్ధి సి.ఐ.ఐ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు నరేంద్ర కుమార్ శరణం, ఐ.టి.సి అగ్రి బిజినెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాహుల్ గౌరహ, పి.ఐ డేటా సెంటర్స్ సి.ఇ.ఓ కళ్యాణ్ ముప్పనేని మాట్లాడుతూ రాష్ట్రంలో సహజ వనరులు, పారిశ్రామికవేత్తల ప్రతిభ, మౌలిక సదుపాయాలు, స్పష్టమైన విధానపరమైన దార్శనికత ఉన్నాయన్నారు. వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు, ఎగుమతులకు ప్రముఖ గమ్యస్థానంగా తీర్చిదిద్దవచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో తన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ఐటీసీ (ITC) సంస్థ కట్టుబడి ఉందన్నారు. రైతుల కోసం 360 డిగ్రీల సమగ్ర పరిష్కారాన్ని అందిస్తున్నామన్నారు. ఇందులో డిజిటల్ వ్యవస్థతో పాటు, లావాదేవీలను సమన్వయం చేసేందుకు భౌతిక వ్యవస్థ కూడా ఉందన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన, వారి అవసరాలకు అనుగుణమైన, శాస్త్రీయ ఆధారాలతో కూడిన వ్యవసాయ సలహాలు అందుతాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను కూడా ఇదే వేదిక ద్వారా విక్రయించుకోవచ్చన్నారు. ఈ కార్యకలాపాలను భౌతికంగా సమన్వయం చేసేందుకు రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో (FPOs) కూడిన విస్తృత వ్యవస్థను మేము అభివృద్ధి చేశామన్నారు. ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక అభివృద్ధి ఈ కార్యక్రమాల ద్వారా సంబంధిత రంగాల్లోని ప్రజలకు గణనీయమైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు స్థిరమైన ఆదాయ మార్గాలను కల్పించడం, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం, స్థానిక సమాజాలు, ప్రజా సంస్థలు, సంబంధిత వ్యవస్థలను మరింత పటిష్ఠం చేయడం ఆశయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పెట్టుబడిదారుల మధ్య ఒప్పంద పత్రాలను కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, రవాణా శాఖ కార్యదర్శి కోన శశిధర్, సి.ఆర్.డి.ఏ కమిషనర్ విజయ రామరాజు, ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు (ఇ.డి.బి) సి.ఇ.ఓ షన్ మోహన్, జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఇతర ఉన్నత అధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, పాల్గొన్నారు.

## బొల్లాపల్లి మండలం సర్పంచి ఎన్నికలలో రిజర్వేషన్ కు నోచుకోని బీసీ వర్గాలు

- **17 వేల బీసీ జనాభాకు దక్కని రిజర్వేషన్**
- **పంచాయితీలు33**
- **బీసీ సర్పంచ్ రిజర్వేషన్. 0"**
- **మండిపడుతున్న బీసీ వర్గాలు**

**వినుకొండ__ అక్టోబర్, 16 (మనసులో మాట)**

వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలంలో జరగబోవు పంచాయితీ సర్పంచ్ ఎన్నికలలో బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. మండలంలో మొత్తం 33 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు .ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రకటించిన పంచాయతీ సర్పంచుల రిజర్వేషన్ జాబితాలో బొల్లాపల్లి మండలానికి ఒక్కటంటే ఒక్కటి కూడా బీసీ రిజర్వేషన్ కేటాయింపు లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది .మండలంలో 17వేల ఓట్ల పైచిలుకు గా ఉన్న బీసీ వర్గాలకు ఒక్క సర్పంచ్ పదవి కూడా లేకపోవడం విడ్డూరమని ఆ వర్గాలు మండిపడుతున్నాయి. ఇటీవల చంద్రబాబు బీసీలకు పెద్ద మొత్తంలో రిజర్వేషన్ కల్పించబోతున్నట్లు ప్రకటించినప్పటికీ బొల్లాపల్లి మండలంలో కనీసం ఒక్క సర్పంచ్ పదవిని కూడా బీసీలకు లేకుండా జాబితా ప్రకటించడంలో ఆంతర్యమేమిటని అవర్గాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మొత్తం రిజర్వేషన్ల ప్రక్రియ లోప భూయిష్టంగా ఉందని వారు అంటున్నారు .17వేల మంది బీసీలలో తమకంటూ ఒక స్థానం కూడా కేటాయించకపోవడం ద్వారా బీసీ వర్గాలను పూర్తిగా అవమానించినట్లేనని వారు అంటున్నారు . మండల వ్యాప్తంగా 33 గ్రామపంచాయతీలు ఉంటే వాటిలో కనీసం ఒకటి కూడా తమ వర్గానికి కేటాయింపు లేకపోవడం ద్వారా బీసీ వర్గాలు జనాభా లెక్కల్లో ఉన్నట్టా లేనట్టా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు .అధికారులు రిజర్వేషన్ జాబితాను మరొకసారి పరిశీలన చేపట్టాలని బీసీ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే బీసీ సంఘాలు ఈ విషయమై పాలకవర్గాలను నిలదీయాల్సిన అవసరం ఉందని వారూ అంటున్నారు తమకంటూ ఒక స్థానం కూడా కేటాయింపు లేనప్పుడు ఇక తాము ఎన్నికల్లో మరొకరికి ఓటు వేసేందుకు ఉత్సాహం చూపాల్సిన అవసరం ఏముంటుందని వారు నిలదీస్తున్నారు. ప్రభుత్వము, అధికారులు స్పందించకుంటే తాము ఎన్నికలను బహిష్కరించే దిశగా ఆలోచన చేయాల్సి వస్తుందని బొల్లాపల్లి మండల బీసీ వర్గాల ప్రజలు హెచ్చరిస్తున్నారు

## శ్రీ సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వల్లూరమ్మ తల్లి

**టంగుటూరు అక్టోబర్ 16, (మనసులో మాట)**



ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగినది. దేవి శరన్న వరాత్రులలో భాగంగా శ్రీ వల్లూరమ్మ అమ్మవారు 6వరోజు శ్రీ సరస్వతీ దేవి అలంకారం లో దర్శనం ఇవ్వడం జరిగినది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రసాదం వితరణ జరిగినది. అని ధర్మకర్తల మండలి చైర్మన్ బొజ్జాశ్రీనివాసు ఋఆలయ కార్యనిర్వహణాధికారి బి.రమేష్ తెలిపారు.




## 6.5 లక్షల విలువ నగలతో సహా దొంగను పట్టుకున్న పోలీసులు

**పెదనందిపాడు అక్టోబర్ 16 (మనసులో మాట)**

పెదనందిపాడు పర్చూరు రోడ్డో చెక్ పోస్ట్ సమీపంలో తన ఇంటి ముందు కూల్ డ్రింక్ షాప్ పెట్టుకొని జీవిస్తున్న బెల్లం శ్రీ నివాసరావు తన ఇంట్లో నగలు పోయినట్లు ఈనెల 1వ తేదీన పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పత్తిపాడు సీఐ పి సుబ్బారావు మాట్లాడుతూ. గుంటూరు జిల్లా పోలీస్ సూపర్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సౌత్ డిఎస్పి పూర్ణచంద్రరావు. పర్యవేక్షణలో పత్తిపాడు సిఐ సుబ్బారావు పెదనందిపాడు ఎస్ఐ. ఏక్నాధులు ఈ కేసు నేను చేదించి ముద్దాయి జరుగుల లోకేష్ ని గురువారం సాయంత్రం పెదనందిపాడు చెక్ పోస్ట్ వద్ద అరెస్ట్ చేసి. అతని వద్ద 6.5 లక్షల రూపాయల విలువ గల. 12 గ్రాముల బంగారు చైను. 8 గ్రాముల నల్లపూసల దండ రెండు జతల చెవి కమ్మలు. 40 గ్రాముల నల్లపూసల దండను స్వాధీనపరుచుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పత్తిపాడు సిఐ పి సుబ్బారావు. పెదనందిపాడు ఎస్ఐ పి ఏక్నాధులను. జిల్లా అధికారి వకుల్ జిందాల్ ప్రత్యేకంగా అభినందించారు. వ్యసనాలకు బానిసై దొంగతనాలు అలవాటు పడ్డ పెదనందిపాడుకు చెందిన జరుగుల లోకేష్ ను పోలీసులు బాపట్ల కోర్టుకు తరలించగా 15 రోజులు రిమాండ్ కోసం బాపట్ల సబ్ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



## ఆమంచి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్ శీలం శ్యామ్

**చీరాల, అక్టోబరు 16: మనసులో మాట**

చీరాల మున్సిపాలిటీకి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ శీలం శ్యామ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం వేటపాలెం మండలం లోని పందిళ్లపల్లిలోని చీరాల మాజీ ఎమ్మెల్యే, బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆమంచి కృష్ణమోహన్ స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఆయన సమక్షంలో శీలం శ్యామ్‌తో పాటు సుమారు 50 మంది టీడీపీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరిక చీరాల స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



## జడ్పీటీసీ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌లు,రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించిన జేసీ సంజన శ్రీ హర్ష

- **భద్రతా ఏర్పాట్లలో రాజీ పడొద్దు.. 24 గంటల పటిష్ట నిఘా ఉంచాలి: అధికారులకు ఆదేశం**

**నరసరావుపేట, అక్టోబర్ 16 (మనసులో మాట)::**

జడ్పీటీసీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా సత్తెనపల్లిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్ మరియు కౌంటింగ్ కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంజన శ్రీ హర్ష క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ, అగ్నిమాపక పరికరాల పనితీరును ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి, ఏజెంట్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రాథమిక వసతులు పకడ్బందీగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 24 గంటల పాటు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును కొనసాగించాలని స్పష్టం చేశారు. పోలింగ్ సామగ్రి పంపిణీ, తిరిగి స్వీకరణ ప్రక్రియలో అత్యంత పారదర్శకత పాటించాలని, ఎక్కడా చిన్నపాటి అవకతవకలకు కూడా తావులేకుండా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ, పోలీస్ మరియు ఎన్నికల విభాగపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- **నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి.**

**మచిలీపట్నం అక్టోబర్ 16 మనసుల మాట :**



మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మచిలీపట్నం నగరంలోని పలు డివిజన్ల పరిధిలో స్వర్ణ వార్డు సచివాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను, నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన దరఖాస్తు ఫారాలు, చెక్‌లిస్టులు, డిజిటల్ గడియారం ఏర్పాటు, ఇతర సామగ్రి అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. నామినేషన్ పత్రాల్లో అభ్యర్థులు పొందుపరిచిన వివరాలు, సంతకాలు, జత చేయాల్సిన ధ్రువపత్రాలు, డిపాజిట్ చెల్లింపు తదితర అంశాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసి నామినేషన్లను స్వీకరించాలని సూచించారు. స్వీకరించిన ప్రతి నామినేషన్‌కు సంబంధించిన వివరాలను ఎలక్టోరల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో అదే రోజు నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొత్తాన్ని తప్పనిసరిగా వీడియో చిత్రీకరణ చేయాలని, నామినేషన్ల స్వీకరణకు ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయాన్ని కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నామినేషన్ల స్వీకరణలో ఏవైనా లోపాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు సత్తెనపల్లి బాలికలు

- **అండర్-17 విభాగంలో సత్తా చాటిన శివ సాయి ఫుట్ బాల్ అకాడమీ క్రీడాకారిణులు**
- **రాష్ట్రానికి,పల్నాడు జిల్లాకు గర్వకారణం ఈ ఆణిముత్యాలు..**

**సత్తెనపల్లి,అక్టోబర్ 16 (మనసులో మాట):**

చదువులోనే కాదు, క్రీడల్లోనూ సత్తా చాటుతూ సత్తెనపల్లి బాలికలు జాతీయ స్థాయికి ఎంపికై పల్నాడు జిల్లా ఖ్యాతిని చాటుతున్నారు. అండర్17 స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు సత్తెనపల్లిలోని శివసాయి ఫుట్‌బాల్ అకాడమీకి చెందిన ఇద్దరు బాలికలు ఎంపిక కావడం విశేషం. సాలిక దుర్గా శరణ్య, తిరునవల్లి నాగ సాయి మహేశ్వరి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు అకాడమీ కోచ్ పాలపర్తి సురేష్ తెలిపారు. ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు రాజమండ్రిలో నిర్వహించిన 70వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ పోటీల్లో వీరిద్దరూ ప్రతిభ కనబరిచారు.తమ ఆటతీరుతో జిల్లా జట్టు నాలుగో స్థానంలో నిలవడంలో కీలకంగా నిలిచి,జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

**బాలికల ప్రతిభకు జాతీయ స్థాయి గుర్తింపు**

క్రీడలపై ఆసక్తి,క్రమశిక్షణ, నిరంతర సాధనతో బాలికలు ఉన్నత స్థాయికి ఎదగగలరని ఈ ఇద్దరు క్రీడాకారిణులు నిరూపిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల్లోనూ అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, సరైన శిక్షణ,ప్రోత్సాహం అందిస్తే జాతీయ స్థాయిలో రాణించగలరని వీరి ఎంపిక చాటి చెబుతోంది.సత్తెనపల్లి నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం స్థానిక క్రీడాభిమానులతో పాటు పల్నాడు జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలుస్తోంది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను సత్తెనపల్లికి చెందిన మాజీ ఫుట్‌బాల్ క్రీడాకారులు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ దాసరి కోటేశ్వరరావు,పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీలాకు పిచ్చయ్య తదితరులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సత్తెనపల్లి సాలిక దుర్గ శరణ్య, తిరునవల్లి నాగ సాయి మహేశ్వరీ బాలికల ఈ విజయం.. క్రీడారంగంలో మహిళలు సాధిస్తున్న ప్రగతికి నిదర్శనం. చదువుతోపాటు ఆటల్లోనూ రాణిస్తూ జాతీయ స్థాయికి అడుగులు వేస్తున్న ఈ క్రీడాకారిణులు మరెందరో విద్యార్థినులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.




# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు సీఐ జగదీష్

**కందుకూరు అక్టోబర్ 16 , (మనసులోమాట)**

కందుకూరు, ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని కందుకూరి సిఐ జగదీష్ హెచ్చరించారు. కందుకూరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ పామూరు బస్టాండ్ వద్ద తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులు రోడ్డు మార్జిన్ కు అవతలే పెట్టుకుని వ్యాపారం చేసుకోవాలని, దసరా పండుగ సందర్భంగాప్రజలకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలు దొంగతనాలు జరగకుండా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా సహకరించాలని సీఐ సూచించారు. అలాకాకుండా రోడ్డు మీద బండ్లు పెట్టి ట్రాఫిక్కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# నిబంధనల మేరకే ఎన్నికల విధులు

- **పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో పోలింగ్ అధికారులకు సమగ్ర శిక్షణ**

**నరసరావుపేట అక్టోబర్ 16 (మనసులో మాట)::**



రాబోయే ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా పల్నాడు జిల్లా ఎన్నికల విభాగం ఆధ్వర్యంలో ప్రిసైడింగ్ అధికారులు (పీవోలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు (ఏపీవోలు) కలెక్టరేట్ ప్రాంగణం లోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో సమగ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల నిబంధనలు, బ్యాలెట్ బాక్సుల నిర్వహణపై పోలింగ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం అమరిక మొదలుకొని పోలింగ్ ముగిసేవరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ అధికారి 1 ఓటర్లను నేరుగా స్పష్టంగా చూసి గుర్తించే స్థానంలో కూర్చోవాలని, వివిధ పార్టీల పోలింగ్ ఏజెంట్ల కూర్చునే విధానం బ్యాలెట్ పేపర్లోని క్రమం ప్రకారం లేదా ఎటువంటి వివాదాలకు తావులేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లో ఓటు గోప్యతను కాపాడుతూనే, అభ్యర్థుల పేర్లు, గుర్తులు స్పష్టంగా కనిపించేలా సరైన వెలుతురు (లైటింగ్) ఏర్పాటు చేయాలని, కేంద్రం వెలుపల పోలింగ్ పరిధి, ఓటర్ల సీరియల్ నంబర్లు, బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలను నోటీసు బోర్డులో తప్పనిసరిగా ప్రదర్శించాలని పేర్కొన్నారు. అనంతరం పోలింగ్ సమయంలో ఎదురయ్యే క్లిష్టమైన సమస్యల పరిష్కారంపై సమగ్ర వివరణ ఇచ్చారు. ఒక ఓటరు కేంద్రానికి వచ్చేసరికే అతని ఓటు వేసినట్లు రికార్డుల్లో ఉంటే, తగిన గుర్తింపు పత్రాల పరిశీలన అనంతరం నిబంధనల ప్రకారం టెండర్డ్ ఓటు కేటాయించాలని తెలిపారు. ఇందుకోసం కేటాయించిన సీరియల్ నంబర్లలోని చివరి బ్యాలెట్ పేపర్లను మాత్రమే వినియోగించాలని, ఈ ఓటును ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రధాన బ్యాలెట్ బాక్స్‌లో వేయకుండా ప్రత్యేక కవర్‌లో భద్రపరచాలని స్పష్టం చేశారు. అలాగే ఛాలెంజ్ ఓట్లు, అంధులు మరియు శారీరక అశక్తుల సహాయక ఓట్ల నిర్వహణపై స్పష్టమైన మార్గదర్శకాలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా బ్యాలెట్ బాక్సుల సీలింగ్ విధానంపై అధికారులకు ప్రత్యక్ష శిక్షణ (డెమో) ఇచ్చారు. పోలింగ్ ప్రారంభానికి ముందు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌ను తెరిచి, లోపల ఏమీ లేదని చూపించి అడ్రస్ ట్యాగ్ వేయాలన్నారు. గ్రీన్ పేపర్ సీల్‌పై పోలింగ్ కేంద్రం వివరాలు, డిస్టింగ్విషింగ్ మార్క్ వేసి, వెనుక వైపు సీల్ నంబర్‌ను నమోదు చేసుకుని ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రంలోనే ఓట్ల లెక్కింపు జరుగుతుంది కాబట్టి ప్రత్యేకంగా బ్యాగుల్లో వేయాల్సిన అవసరం లేదని, అయితే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ బాక్సులను మాత్రం క్లాత్ బ్యాగుల్లో భద్రపరిచి, నాలుగు వైపులా లక్కతో సీలు చేసి తగిన రశీదులతో సంబంధిత రిసెప్షన్ కౌంటర్లలో అప్పగించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల విభాగం అధికారులు, మాస్టర్ ట్రైనర్లు మరియు పెద్ద సంఖ్యలో పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘగర్ నియంత్రణపై అవగాహన కల్పించడమే లక్ష్యం డివిఆర్ DiA రైస్ ఆయుష్ ఫిజియోథెరపీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మంగళగిరి అక్టోబర్ 16 మనసులో మాట::**

షుగర్ నియంత్రణకు డివిఆర్ DiA ఎక్సలెంట్ రైస్ ఎంతగానో ఉపయోగపడుతుందని సంస్థ చైర్మన్ నిరూపమా రెడ్డి అన్నారు ప్రతిరోజు డివిఆర్ DiA రైస్ మూడు పూటలా ఎలాంటి సందేహం లేకుండా తృప్తిగా ఆరగించవచ్చని ఆమె అన్నారు

మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎదురు డివిఆర్ DiA రైస్ వారిచే ఆయుష్ ఫిజియోథెరపీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది డివిఆర్ DiA రైస్ సంస్థ ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజలు 300 మంది ఉచితంగా రక్త పరీక్షలు చేయించుకున్నారు ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ నిరూపమా రెడ్డి మాట్లాడుతూ షుగర్ ఉన్న వారి కోసం డివిఆర్ DiA రైస్ సంస్థ స్వయంగా ఆర్గానిక్ పద్ధతిలో వరి పంటను పండించడం జరుగుతుందన్నారు సంవత్సరానికి ఒక్కసారి పండే దానాలో G. I వాల్యూ 51 ఉంటుందని అన్నారు డివిఆర్ DiA రైస్ వినియోగించిన నాటి నుండే షుగర్ అదుపులో ఉంటుందని అన్నారు

ప్రతిరోజు వ్యాయామాలు యోగాలకు ఎంత ప్రాధాన్యతిస్తామో డివిఆర్ DiA రైస్ కు అంతే ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు

మా సంస్థ ప్రత్యేకంగా షుగర్ ఉన్న వారి కోసం ఇడ్లీ రవ్వ దోశ నూక వంటి ఆహార పదార్థాలను అందిస్తుందన్నారు

దసరా నవరాత్రులను పురస్కరించుకొని డివిఆర్ ఎక్సెలెంట్ రైస్ బ్యాగులను కేజీ 5 కేజీలు 10 కేజీలు 26 కేజీల రైస్ రాయితీ రూపంలో అందిస్తున్నట్లు చెప్పారు

నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే డివిఆర్ DiA రైస్ లక్ష్యమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ దేవర శివకుమార్ మేనేజర్ దేశబోయిన గోపాలకృష్ణ భారతి డివిఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు











## పట్టణ అభ్యర్థుల ఎన్నికల
# వ్యయ పరిమితులు ఇవే

**గుంటూరు, అక్టోబర్ 16 మనసులో మాట :**

ఎన్నికలలో అభ్యర్థులు చేయాల్సిన వ్యయ పరిమితులను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు వ్యయ వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

**మేయర్ అభ్యర్థికి**
**రూ.25 లక్షల పరిమితి.**

నగర పాలక సంస్థ వార్డు సభ్యులకు రూ.10 లక్షలు

పురపాలక సంఘం అధ్యక్షులకు రూ. 20 లక్షలు

పురపాలక సంఘంలో వార్డు సభ్యులకు రూ.7.50 లక్షలు

అభ్యర్థులు వారికి నిర్దేశించిన పరిమితుల వరకు మాత్రమే వ్యయం చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై సంబంధిత నోడల్ అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుసరించి లేని ఏ అంశాన్ని ఉపేక్షించరదన్నారు. వ్యయ కమిటీలు, స్టాటిక్ సర్వేలియన్స్ బృందాలు వీడియో వ్యూయింగ్ బృందాలు, ఎం.సి.సి బృందాలు రేయింబవళ్ళు తనిఖీ నిర్వహించాలని స్పష్టం చేశారు. సంబంధిత నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డిప్యూటీ కలెక్టర్లు గంగ రాజు, డేవిడ్, , ఎస్.ఐ.ఎస్.డబ్ల్యు సమన్వయ అధికారి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# దాచేపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన పల్నాడు ఎస్పి

**దాచేపల్లి, అక్టోబర్ 16 ( మనసులో మాట )**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పల్నాడు ఎస్పి జగదీష్ అదహళ్లి శుక్రవారం రాత్రి దాచేపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా దాచేపల్లి మండలంలో శాంతి భద్రతల విషయం పై స్థానిక పోలీసు అధికారులతో సమీక్షించారు. స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ముందు నుండే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాచేపల్లి సిఐ షేక్ ఖాజావలి, సిబ్బంది పాల్గొన్నారు





# వినుకొండ లో మొట్టమొదటి నామినేషన్ దాఖలు

**వినుకొండ__ అక్టోబర్,16 (మనసులో మాట)**

ఈనెల 28వ తేదీన జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వినుకొండ పురపాలక సంఘం ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. అధికార ప్రతిపక్ష పార్టీల నుండి అభ్యర్థుల ఖరారు కు సంబంధించి తకరారు ఇంకా పూర్తికానప్పటికీ స్వతంత్ర అభ్యర్థులు మాత్రం ముందుకు వచ్చి నామినేషన్లను దాఖలు చేసేందుకు ఉత్సాహం పలువురు తాము చైర్మన్ స్థానానికి అభ్యర్థిగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తామంటూ సొంతంగా ప్రకటనలు ఇచ్చుకుంటుండగా మరికొందరు కౌన్సిలర్ స్థానాలకు అభ్యర్థిత్వలను అంగీకరించాలాటూ ముందుకు వస్తున్నారు ఇందులో భాగంగా వినుకొండ పట్టణ పరిధిలోని 6 వ వార్డు కు సంబంధించి ఇండిపెండెంట్ అభ్యర్థి గా దేవరపల్లి కిషోర్ అనే వ్యక్తి మొట్టమొదటగా నామినేషన్ పత్రాలను శుక్రవారం ఉదయం దాఖలు చేశారు . దీంతో వినుకొండ పట్టణ పురపాలక సంఘ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియలో తొలి ఘట్టం ప్రారంభమై నట్లుగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కాగా మొట్టమొదటి నామినేషన్ దాఖలు చేసిన దేవరపల్లి కిషోర్ ప్రస్తుత ఎమ్మెల్యే, చీఫ్ విప్ జీవి ఆంజనేయులు వద్ద గతంలో డ్రైవర్ గా విధులు నిర్వహించి న వ్యక్తిగా పట్టణ ప్రజలకు సుపరిచితులు కావడం గమనార్హం.

# కనకదుర్గ అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి



**ఇంద్రకీలాద్రి,అక్టోబర్ 16 ( మనసులో మాట )**

దసరా మహోత్సవాల్లో ఆరవ రోజు ఆశ్వీజ శుద్ధ షష్టి మూలా నక్షత్రం సరస్వతి దేవి రూపం (అమ్మవారి జన్మ నక్షత్రం) ఇంద్రకీలాద్రి పె కొలువున్న కనకదుర్గమ్మ ఆలయానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడానికి సతీసమేతంగా చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

● ఆలయ మర్యాదలతో ముఖ్యమంత్రి దంపతులకు స్వాగతం.

● ముఖ్యమంత్రి చంద్రబాబుకు పరివేష్టం అలంకరించిన స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ.

● పట్టువస్త్రాలు, సారెతో సతీసమేతంగా ఆలయంలోకి వెళ్లిన సీఎం చంద్రబాబు దంపతులు.

● సీఎం పట్టు వస్త్రాల సమర్పణ సమయంలోనూ కొనసాగిన సామాన్య భక్తుల దర్శనాలు.

● బంగారు వాకిలి వరుస మినహా ఇతర 4 క్యూలైన్లలోనూ యధాతథంగా కొనసాగుతున్న దర్శనాలు

● పండితుల వేద మంత్రాల నడుమ అమ్మవారి అంతరాలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి.

● అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం చంద్రబాబు దంపతులు.

● ఆశీర్వచన మండపంలో వేదాశీస్సులను అందజేసిన అర్చకులు

● అమ్మవారి శేషవస్త్రాలు అందించిన కార్యనిర్వహణ అధికారి శీనానాయక్





కనకదుర్గ అమ్మ వారికి పట్టువస్త్రాల సమర్పించిన అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

● రాష్ట్ర ప్రజలందరికీ దసరా నవరాత్రులు శుభాకాంక్షలు.

● ప్రభుత్వం తరపున అమ్మవారికి కుటుంబ సమేతంగా చీర, సారె సమర్పించాను. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నాను.

● భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ బోర్డ్, అధికారులు సమర్థవంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

● 6 రోజుల్లో 8 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

● చిన్నారుల నుంచి పెద్దల వరకూ అందరూ భక్తితో వచ్చి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటున్నారు.

● విజయవాడ ఉత్సవ్ 2.0, జాతీయ సరస్ మేళా రెండూ ఇక్కడే జరుగుతున్నాయి.

● దేశంలో ప్రముఖంగా జరుపుకునే ఉత్సవాల్లో విజయవాడ దసరా ఉత్సవ్ ఉండటం శుభ పరిణామం.

● రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించా.

● పేదరిక నిర్మూలన జరిగి మెరుగైన జీవన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకున్నట్టు హెల్తీ,వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీ ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

# 'రాష్ట్రాన్ని కురుక్షేత్రంగా మార్చాలన్నదే జగన్ దురాలోచన

- **దేవతల యజ్ఞాల్ని రాక్షసులు భగ్నం చేసినట్టు.. రాష్ట్రాభివృద్ధిని, ప్రజాసంక్షేమాన్ని జగన్ అడ్డుకుంటున్నాడు. : ప్రత్తిపాటి**
- **ప్రజాస్వామ్యంలో అంతిమ అధికారం ప్రజలదేననే సత్యం గ్రహించనంతకాలం జగన్ రాజకీయాలకు అనర్హుడే : ప్రత్తిపాటి**
- **హింసను ప్రోత్సహించి, రక్తపాతంతో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలన్నదే జగన్ ఎత్తుగడ : ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట అక్టోబర్ 16 మనసులో మాట**

" కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య పునాదులపై ఏర్పడితే, వైసీపీ హింసారాజకీయాల నుంచి పుట్టింది. దేవతల యజ్ఞాల్ని రాక్షసులు భగ్నం చేసినట్టు.. ప్రజాప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాల్ని నాశనం చేయడానికి జగన్ కుట్రలు చేస్తున్నాడు. ప్రజాస్వామ్యంలో అంతిమ అధికారం ప్రజలదేననే సత్యాన్ని గ్రహించనంతకాలం జగన్ రాజకీయాలకు అనర్హుడే. స్థానిక ఎన్నికలు ఆపాలి.. వేలకోట్ల నిధుల్ని రాకుండా చేయాలన్న దురాలోచనతోనే జగన్.. వైసీపీ కేడర్నిరెచ్చగొట్టి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడు. హింసను ప్రోత్సహించి, రాష్ట్రంలో రక్తపాతం సృష్టించి, పెట్టుబడుల్ని అడ్డుకోవాలన్నదే గొడ్డలి పార్టీ కుయుక్తి.

దాడులు, బెదిరింపులు, భయాందోళనలతో ప్రజాభిప్రాయాన్ని, వారి నిర్ణయాల్ని మార్చాలన్నదే జగన్ దురాలోచన. రాజకీయ ప్రత్యర్థుల్ని శాశ్వత శత్రువులుగా, మార్చి రాష్ట్రాన్ని రావణకాష్టం చేసేందుకు గొడ్డలిపార్టీ తహతహలాడుతోంది. రాష్ట్రం ప్రశాంతంగా, ప్రజలు సంతోషంగా ఉన్న తరుణంలో జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో ప్రజాతీర్పు తప్పకుండా తనపార్టీకి వ్యతిరేకంగా వస్తుందని జగన్ కు అర్థమైంది. వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవని తెలిసే.. జగన్ హింసా రాజకీయాలకు తెరలేపాడు. ప్రజాక్షేత్రంలో గెలిచే సమర్థత లేకే .... జగన్ రాష్ట్రాన్ని కురుక్షేత్రంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాడు. కూటమి ప్రభుత్వం ప్రజామోదంతో, నిబంధనల ప్రకారం స్వేచ్ఛగా ఎన్నికల నిర్వహణకు సిద్ధమవడాన్ని జగన్ ఓర్వలేకపోతున్నాడు. పాము తన పిల్లల్ని తానే మింగినట్టు, రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ సొంత పార్టీ కార్యకర్తల్నే బలిచేస్తున్నాడు. గతంలో పర్యటనల పేరుతో అమాయకుల్ని బలితీసుకున్న జగన్.. నేడు ఏకంగా సామాన్యుల్ని బలిపెట్టి, తన పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడు.



దుర్మార్గాలు, దురాలోచనలకు అలవాటుపడిన జగన్.. ఎప్పటికీ ప్రజా తీర్పును గౌరవించలేదు. ప్రజాస్వామ్యాన్ని ఆమోదించలేదు. జగన్ హింసను నమ్ముకుంటే.. కూటమి ప్రభుత్వం ప్రజల్ని నమ్ముకుంది. పుంగనూరు, ధర్మవరం, రాయచోటి ఘటనలు.. వైసీపీ ప్రేరేపిత రాజకీయ హింసాత్మక ఘటనల్లో మొదటి ఘట్టంగా చూడాలి. స్థానిక ఎన్నికల్ని అడ్డుకోవడం జగన్ లక్ష్యమైతే, ఎన్నికల్ని సమర్థవంతంగా నిర్వహించి, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలన్నది చంద్రబాబు ఆలోచన. ప్రజా ప్రభుత్వంలో గొడ్డలిపార్టీ హింసా రాజకీయాలు సాగవని జగన్ తెలుసుకోవాలి." అని ప్రత్తిపాటి శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు.

# వైసీపీ బొల్లాపల్లి మండల ఎంపీపీ, జడ్పిటిసి అభ్యర్థులుగా భూక్యా హున్య నాయక్, అన్నెం పున్నారెడ్డి

**వినుకొండ అక్టోబర్ 16 (మనసులో మాట)**



త్వరలో జరగనున్న మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున
బొల్లాపల్లి మండల ఎంపీపీ అభ్యర్థిగా భూక్యా హున్య నాయక్ , జడ్పిటిసి అభ్యర్థిగా అన్నెం పున్నారెడ్డి లను ఆ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు శుక్రవారం సాయంత్రం ప్రకటించారు.

ఈ సందర్భంగా బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ.. పార్టీ నాయకులందరూ సమష్టిగా చర్చించి, అభ్యర్థుల అర్హతలు, ప్రజల్లో ఉన్న ఆదరణను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సౌమ్య స్వభావం, మంచి మనసు, ప్రజలకు సేవ చేయాలనే తపన కలిగిన భూక్యా హున్య నాయక్WWకు ఎంపీపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. అన్నెం పున్నారెడ్డి కూడా జడ్పీటీసీ అభ్యర్థిగా అన్ని విధాలా అర్హుడని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలంతా అభ్యర్థులకు అండగా నిలిచి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బొల్లాపల్లి మండలంలో తాగునీటి సమస్యపై బొల్లా బ్రహ్మనాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండలంలోని తండాలు, గ్రామాల ప్రజలు నేటికీ తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతులకు న్యాయం చేయాల్సిన పాలకులు వారితో రాజకీయాలు చేస్తూ, పోలీసుల ద్వారా రైతులపై ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

# చిన్నారి ప్రాణ రక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ



- **ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చొరవతో రూ.1,01,192 మంజూరు**

**నరసరావుపేట, అక్టోబర్ 16 (మనసులో మాట)::**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపద వేళ అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన యర్రం పరీణిక ద్వితి అనే చిన్నారి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) నుంచి రూ.1,01,192 ఆర్థిక సహాయం మంజూరైంది.చిన్నారికి మెరుగైన వైద్యం అందించేందుకు అయ్యే ఖర్చు పేద కుటుంబానికి భారంగా మారడంతో, బాధితుల వినతి మేరకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి త్వరితగతిన రూ.1,01,192 నిధులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చినా సహాయం అందించేందుకు ముందుంటాం. బాధితులకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందేలా చూడటమే మా బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల ప్రాణాలను నిలబెట్టే సంజీవనిలా పనిచేస్తోంది అని తెలిపారు. చిన్నారి మెరుగైన వైద్యం కోసం పెద్ద మనసుతో స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి చిన్నారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్నికల్లో ఓటమి తప్పదనే దాడులతో గొడ్డలి పార్టీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది

- **గొడ్డలి పార్టీ నాయకులు రౌడీయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోం**
- **రాయలసీమలో ఫ్యాక్షన్, ముఠా తగాదాలను అణచివేసిన నాయకుడు సీఎం చంద్రబాబు**
- **సీఎం చంద్రబాబు ముందు తోకజాడిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి**
- **ఎన్నికలు ఏవైనా కూటమి ప్రభంజనం ఖాయం**
- **మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**మంత్రి కార్యాలయం, అక్టోబర్ 16 , (మనసులోమాట )**



స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదనే దాడులతో గొడ్డలి పార్టీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. శుక్రవారం మున్సిపల్ నామినేషన్ల సందర్భంగా పుంగనూరు, తిరుపతి ఘటనలలో వైసీపీ తీరుపై మంత్రి స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ....ఎన్నికల్లో ఓటమి తప్పదనే దాడులతో గొడ్డలి పార్టీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. నిబంధనలు ఉల్లంగించి మిథున్ రెడ్డి వందలాదిమంది అనుచరులతో నామినేషన్ కేంద్రంలోకి వెళ్లడం ఏంటి? మిథున్ రెడ్డి అనుచరులు టీడీపీ కార్యకర్తలపై దాడి చేయడమే కాకుండా కారుతో ఢీకొట్టి చంపేందుకు కుట్రపన్నారు. గొడ్డలి పార్టీ నాయకులు రౌడీయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోం. రాయలసీమలో ఫ్యాక్షన్, ముఠా తగాదాలను అణచివేసిన నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన ముందు తోకజాడిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. గొడ్డలి పార్టీ గూండాలు ఎన్నికల్లో అలజడులు సృష్టించాలని చూస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని, ఎన్నికలు ఏవైనా కూటమి ప్రభంజనం ఖాయమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

# అక్రమంగా మద్యం తరలిస్తున్న మహిళ అరెస్ట్



**చిలకలూరిపేట అక్టోబర్ 16 మనసులో మాట**

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
పోలీసులు తెలిపిన సమాచారం మేరకు చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామానికి చెందిన చెంబేటి రేణుక (65, భర్త: గోవిందు) అనుమతి లేకుండా 180 ఎంఎల్ పరిమాణం కలిగిన 25 మద్యం సీసాలను తన వద్ద ఉంచుకుంది. వాటిని గ్రామంలో అధిక ధరలకు విక్రయించేందుకు తరలిస్తుండగా, విశ్వసనీయ సమాచారం మేరకు చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఆమెను పట్టుకున్నారు.
ఆమె వద్ద నుంచి 25 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# అక్రమ మద్యం విక్రయాలపై పోలీసుల దాడి.

- **15 మద్యం బాటిళ్లు స్వాధీనం ఒకరు అరెస్ట్**

**యడ్లపాడు అక్టోబర్ 16 మనసులో మాట**

అనధికారికంగా మద్యంవిక్రయిస్తున్న వ్యక్తిపై పోలీసులు చర్యలు చేపట్టారు. ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన దాట్ల వెంకట రామ రాజు (65)ను అరెస్ట్ చేసి,అతని వద్ద నుంచి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.
వివరాల్లోకి వెళితే గ్రామంలో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు నిందితుడినిఅదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న 180 ఎంఎల్ పరిమాణం కలిగిన 14 ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ బాటిళ్లతో పాటు, 750 ఎంఎల్ పరిమాణం కలిగిన ఒక ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.2,520గా ఎస్ ఐ తెలిపారు.ఈ ఘటనపై ఎడ్లపాడు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 190/2026గా కేసు నమోదు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్టంలోని సెక్షన్ 34(A)(i) కింద కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఎస్ ఐ టి శివరామకృష్ణ వెల్లడించారు.



# ఎన్నికల వేళ గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు

- **సత్తెనపల్లి డీఎస్పీ డాక్టర్ కృష్ణ చైతన్య హెచ్చరిక**
- **లక్కరాజు గార్లపాడులో పోలీసుల కార్డెన్ సెర్చ్**
- **పత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**





**సత్తెనపల్లి రూరల్, అక్టోబర్ 16 (మనసులో మాట):**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పల్నాడు జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు చేపడుతోంది.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, గ్రామాల్లో శాంతిభద్రతలు అదుపులో ఉండేలా పోలీసులు నిఘా పెంచారు.
పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదాహల్లి ఆదేశాల మేరకు,సత్తెనపల్లి డీఎస్పీ డాక్టర్ కృష్ణ చైతన్య సమక్షంలో సత్తెనపల్లి రూరల్ మండల పరిధిలోని లక్కరాజు గార్లపాడు గ్రామంలో 80 మంది పోలీసులతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.అనుమానితుల ఇళ్లతో పాటు గడ్డివాముల్లోనూ తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పద వస్తువులు,అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన ఆధారాల కోసం పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.
కార్డెన్ సెర్చ్ లో భాగంగా సరైన పత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఆయా వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలను యజమానులు చూపించి తమ వాహనాలను తీసుకెళ్లవచ్చని డీఎస్పీ డాక్టర్ కృష్ణ చైతన్య స్పష్టం చేశారు.అయితే,సంబంధిత పత్రాలు చూపించని వాహనాలను కోర్టులో హాజరు పరిచే చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.
ఎన్నికల సమయంలో గ్రామాల్లో గొడవలు సృష్టించే వారిపైనా,ప్రజల మధ్య ఉద్రిక్తతలు కలిగించే వారిపైనా పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు డీఎస్పీ తెలిపారు.ఇప్పటికే గొడవలకు పాల్పడుతున్న కొంతమందిని బైండోవర్ చేసినట్లు వెల్లడించారు.
ఎవరైనా ఎన్నికల సమయంలో గొడవలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించి అల్లర్లకు పాల్పడితే ఐదు లక్షల రూపాయల వరకు విధించే అవకాశం ఉందని దానితో పాటు జైలు శిక్షన్నారు.
అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని డీఎస్పీ డాక్టర్ కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.
గ్రామాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు జరిగినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి రూరల్ సీఐ రాంబాబుతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినుకొండ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పఠాన్ కరీముల్లా ఖాన్



**వినుకొండ__ అక్టోబర్ ,16 (మనసులో మాట)**
రాబోయే వినుకొండ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి , పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మరియు పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పఠాన్ కరీముల్లా ఖాన్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు కాంగ్రెస్ పార్టీ వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ బోయపాటి రామాంజనేయులు ప్రకటించారు.
శుక్రవారం సాయంత్రం వినుకొండ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ
పఠాన్ కరీముల్లా ఖాన్ 1996 నుంచి కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి విభాగమైన NSUI నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ, పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ వచ్చారు. వినుకొండ పట్టణంలోని ప్రజా సమస్యలపై, యువత, విద్యార్థులు, మౌలిక సదుపాయాలు, మంచినీటి సమస్య వంటి అనేక అంశాలపై పోరాటం చేసిన అనుభవం ఆయనకు ఉంది. వినుకొండ పట్టణంపై పూర్తి అవగాహన, ప్రజల పట్ల నిబద్ధత, కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం కరీముల కలిగి ఉన్నారని బోయపాటి అన్నారు.
దేశంలో రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషి మనందరికీ స్ఫూర్తిదాయక మనీ, కాంగ్రెస్ పార్టీ దేశానికి రాష్ట్రానికి ఎంతో అవసరమనే నమ్మకంతో ముందుకు సాగు తున్నట్లు తెలిపారు.
వినుకొండ మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 36 వార్డుల్లో అన్ని కులాలు, మతాలు, వర్గాలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ అభ్యర్థులను నిలబెట్టి, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగబో తున్నట్లు తెలిపారు
పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయనే దానికి పఠాన్ కరీముల్లా ఖాన్ ఎంపిక ఒక నిదర్శనం. ఆయనకు ఉన్న రాజకీయ అనుభవం, ప్రజా సమస్యలపై అవగాహన, ప్రజల పట్ల అంకితభావం వినుకొండ పట్టణ అభివృద్ధికి ఉపయోగపడతాయని మేము విశ్వసిస్తున్నా మన్నారు
ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రెడ్డిబోయిన ప్రసన్న కుమార్ , వినుకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగూరి భాషా , పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షులు శ్రీ పిడుగు విజయ్ , పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కందుల దేవా , శ్రీ హరి బాబు , బాలిరెడ్డి , వినుకొండ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ , వినుకొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి రమాదేవి , ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ కేంద్రాల పరిశీలన

- **పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్,జెడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి**

**సత్తెనపల్లి రూరల్, అక్టోబర్ 16 (మనసులో మాట):**
జడ్పీటీసీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 9 మండలముల కు,సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామంలో గల లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు,రిసెప్షన్ కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్,జడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంజన శ్రీహర్ష తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్,రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు,సీసీ కెమెరాలు,అగ్నిమాపక పరికరాలు,త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్ట్రాంగ్ రూములకు 24 గంటల పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. సదరు కార్యక్రమంలో సత్తెనపల్లి డివిజన్ పరిధిలోని అన్ని మండలముల తహసిల్దార్ లు,ఎంపీడీఓలు,ఎస్ హెచ్ ఓలు,రిటర్నింగ్ అధికారులు,ఆర్డీఓ,డీఎల్డీఓ ,డీఎస్పీ, సర్వే,ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# శావల్యాపురం మండలం సర్పంచ్ రిజర్వేషన్ లిస్ట్ మరియు వార్డుల సంఖ్య

**వినుకొండ__ అక్టోబర్ 16 (మనసులో మాట)**

**వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం మండలం (15 పంచాయతీలు)**

| | | | |
|---|---|---|---|
| 1 | బొందిలిపాలెం | BC(W) | 8 |
| 2 | చినకంచెర్ల | UR(W) | 8 |
| 3 | గుంటుపాలెం | UR | 8 |
| 4 | ఇరియపాడు | BC(W) | 8 |
| 5 | కనుమర్లపూడి | UR | 10 |
| 6 | కరుమంచి | ST | 12 |
| 7 | కొత్తలూరు | UR | 10 |
| 8 | మతుకుమల్లి | UR(W) | 12 |
| 9 | ముంద్రువారిపాలెం | SC(W) | 10 |
| 10 | పిచ్చికలపాలెం | SC | 8 |
| 11 | పొట్లూరు | UR | 12 |
| 12 | సనంపూడి | UR(W) | 10 |
| 13 | సవల్యాపురం | BC | 12 |
| 14 | వాయకల్లు | SC | 8 |
| 15 | వెల్పూరు | UR(W) | 14 |

# వెల్లటూరు గ్రామంలో శాంతి కమిటీ ఏర్పాటు



**అక్టోబర్ 16 (మనసులో మాట)**

పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో రానున్న ఎన్నికలను పురస్కరించుకొని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రశాంత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా రూరల్ సీఐ బ్రహ్మయ్య, ఎస్సై సమీర్ భాష గ్రామస్తులతో సమావేశమై పీస్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా, ప్రజలందరూ శాంతియుతంగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, గ్రామంలో అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు భారీ రూట్ మార్చ్

**ఒంగోలు అక్టోబర్ 16, (మనసులో-మాట )**

ప్రకాశం ఒంగోలు నగరంలో పోలీసులు భారీ రూట్ మార్చ్ నిర్వహించారు మున్సిపల్ ఎన్నికలు అలాగే త్వరలో జరగనున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో ఒంగోలు నగరంలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అదనపు బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఉంగరం లోని వన్ టౌన్ టూ టౌన్ తాలూకా పరిధిలోని మూడు కీలక ప్రాంతాల్లో రూట్ మార్చ్ నిర్వహించామని ప్రజలు ఎలాంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని




డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు. అదే సమయంలో ఎన్నికల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన శాంతిభద్రతలకు నిఘాతం కలిగించిన ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈపూరు మండల జడ్పీటిసి డేస్ లో రామినేని శ్రీవిద్య

**వినుకొండ__ అక్టోబర్, 16 (మనసులో మాట)**

పల్నాడు జిల్లా



ఈపూరు మండల జడ్పీటీసీ రేసులో శ్రీరామనేని శ్రీవిద్య పేరు చర్చలోకి వచ్చింది. ముప్పాళ్ల గ్రామం నుంచి అవకాశం వస్తే పోటీలో ఉంటారని అభిప్రాయం వ్యక్తమవుతోంది. శ్రీరామనేని శ్రీవిద్య భారత్ గ్యాస్ ఏజెన్సీ డీలర్‌గా, అలాగే గ్రానైట్ వంటి వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఆమె ప్రస్తుతం ముప్పాళ్ల గ్రామ నీటి సంఘం అధ్యక్షులు లింగా ప్రసన్న కోడలిగా, నూజెండ్ల ఈనాడు రిపోర్టర్ శ్రీరామనేని హనుమంతరావు కుమార్తెగా పరిచయం కలిగి ఉన్నారు. ఆర్థికంగా బలమైన కుటుంబ నేపథ్యం, సేవ కార్యక్రమాల్లో పాల్గొనే స్వభావం, మండలంలోని పలు గ్రామాలతో బంధుత్వాలు, ప్రజలతో పరిచయాలు ఆమెకు ప్రత్యేకతగా చర్చగా నిలిచాయి. స్థానిక టీడీపీ నాయకులతో సత్సంబంధాలు ఉండటం కూడా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సూచనలు, పార్టీ నిర్ణయం మేరకు అవకాశం వస్తే, జడ్పీటీసీగా పోటీ చేయడానికి సిద్ధమని సమాచారం.




SRI KANCHERLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS CREATIONS
Yadha Kumar's
- VICTORY OVER ENEMIES
COMING SOON
PRODUCER K. UPENDRA DIRECTOR YADHA KUMAR CO PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA
GUNA SEKHARAN RAGHU KUNCHE SHYAM KUMAR .P PRASADULA MADHU BABU DRAGON PRAKASH RAJ KRISHNA
LOOKS RAJSEKHAR BALU UTTAR KUMAR CHANDU RAMESH SURYANARAYANA TRINADH BABU

మనసులో మాట
KANCHARLA

